# కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దు

- పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం
- దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాల అమలు
- ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి చేయూత
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు



నర్సంపేట 16వ వార్డు నుంచి పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నర్సంపేట, అక్టోబర్ 28: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలను కోరారు. నర్సంపేట 16వ వార్డులోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కరెంటు కష్టాలు తప్పవన్నారు. రైతులు, ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్ సర్కారుకు అండగా నిలవాలని కోరారు. పేదల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవని గుర్తుచేశారు. పేదలకు లబ్ధి చేకూర్చేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ దళితబంధు, బీసీబంధు, రుణ సాయం తదితర పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో రాజేశ్, జగదీశ్వర్, నవీన్‌కుమార్, ఎస్ మధు, గొర్రె సుకుమార్, మడికొండ ప్రభాకర్, సంగునాల గణేశ్, సంగునాల శ్రీను, ఎండీ అక్బర్, ఎండీ ఫిరోజ్, ఎస్‌కే యూసుఫ్, బేరి మనోజ్, సమీర్, నదీన్‌ఖాన్, వడిచర్ల ప్రవీణ్, తుమ్మల రామ్‌చరణ్, సందీప్, ఆరీఫ్, అబ్దుల్ రహీం, ఆదిత్య, మార్త హరిప్రసాద్, ఇర్ఫాన్, అసీఫ్, అబుబాకర్, రాజశేఖర్‌రావు, తుమ్మలపెల్లి తరుణ్, రామగిరి త్రినేశ్, ఇడిగాని జడ్సన్, బొల్లపెల్లి హేమంత్, నందరిగి విజయ్, చందగిని చంద్రశేఖర్, అజార్, సచిన్, వరప్రసాద్, రాజు, రఘు, భానుప్రసాద్, హైమద్, అఫ్రోజ్, శివాజీ, యాకూబ్, రాకేశ్, సతీశ్, జెమిని, గౌతం, గుంషా ఉన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి, కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ-రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

### పథకాలకు ఆకర్షితులై..

నర్సంపేటరూరల్: సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురిజాలకు చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పోటు లక్ష్మారెడ్డితోపాటు మరో ఐదుగురు పెద్ది సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్, సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారు శ్రీలత-రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ అన్న కోమల-రాజమల్లు, పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు ముదురు రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎడ్ల రవీందర్ పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టాలి..

ఖానాపురం: నర్సంపేట నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి తనకు పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారిపేటలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మండలంలో వలసల జోరు

నెక్కొండ: మండలంలో బీఆర్‌ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న, మాజీ వార్డు సభ్యురాలు ఈదునూరి మాలతి, పట్టణ అధ్యక్షుడు పలుసం ముత్తయ్యతోపాటు పలు గ్రామాలకు చెందిన సీపీఎం నాయకులు నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో సీపీఎంకు చెందిన డాక్టర్ ఈదునూరి రాఘవులు, అన్నమనేని రవీందర్‌రావు, మాచర్ల వెంకటయ్య, సంగి పుల్లయ్య, ఆడెపు సారయ్య, శ్రీమంతుల బ్రహ్మయ్య, బోయిని గోపాల్, బత్తిని చంద్రయ్య, వీరగోని రమేశ్, రేకుల రాజయ్య, మాలోత్ చిట్టిబాబు, బైరి పద్మ, లింగోజు మంజుల, కక్కెర్ల శారద, కాసు దేవేందర్‌రాజు, గుగులోత్ బిచ్చా, మహేంద్ర, లింగోజి, సుబ్బమ్మ, బానోత్ రవి, ఈదునూరి చందు, ఈదునూరి సురేశ్, వల్లందాసు నిశాంత్, ఈతునూరి బబ్లు, జిల్లా భిక్షపతి, జిల్లా హైమ, కట్ట రామారావు, జిల్లా రేణుక ఉన్నారు. కార్యక్రమంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, పీపీ షేక్ అబ్దుల్‌నబీ, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, సీనియర్ నాయకుడు గుంటుక సోమయ్య పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం

దుగ్గొండి/చెన్నారావుపేట: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమని, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పొనకల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొంతి అనుచరుడు బుస్సారి బాబురావుతోపాటు పులువురు కార్యకర్తలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, బండి జగన్, సీనియర్ నాయకుడు వంగేటి అశోక్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులతో పాటు తదితర గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండంలోని చెరువుకొమ్ముతండా, జల్లి గ్రామాలకు చెందిన 25 కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దూ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ సింగిల్ లార్జెస్ట్ పార్టీ

నర్సంపేట రూరల్, అక్టోబర్ 28: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సింగిల్ లార్జెస్ట్ పార్టీ అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని ద్వారకపేట ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న సందర్భంగా పాటించాల్సిన వ్యూహాలపై పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. పని చేసేది ఎవరో.. పారిపోయేది ఎవరో... ప్రజలు తేల్చే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. మన బలం, బలగం ముందు ప్రతిపక్షాల స్థాయి చాలా చిన్నదన్నారు. సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, రాయిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు వరం బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో

- కోటలో అన్ని వర్గాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించాం
- చారిత్రక ఖిల్లాను అభివృద్ధి చేస్తా..
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- 38వ డివిజన్ లో ఆత్మీయ సమావేశం



గిర్మాజీపేట: హనుమాన్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, అక్టోబర్ 28: సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల పాలిట వరమని వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 38వ డివిజన్‌లోని మున్నూరుకాపు కమ్యూనిటీ భవనంలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పొందుపర్చిన సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 3 వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే, రైతుబంధు సాయం రూ. 16 వేలకు పెంచనున్నారని గుర్తుచేశారు. కేవలం పదేళ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సుపరిపాలన అందించి దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెట్టారన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో రూ. 4100 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కోటలో అన్ని వర్గాలకూ కమ్యూనిటీ భవనాలు నిర్మించామన్నారు. తాను మరోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే చారిత్రక ఖిల్లాను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికలు వచ్చాయని కొందరు నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ మభ్యపెట్టడానికి వస్తారని, వారిని సూటిగా ప్రశ్నించాలని ఎమ్మెల్యే కోరారు. కాగా, మున్నూరుకాపు భవనానికి గజ్జెల పాపయ్య, ఆగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గజ్జెల రామనాథం, సత్యనారాయణ, రమేశ్‌బాబు, రామకృష్ణ స్థల దాతలుగా నిలిచి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు మిట్టపల్లి కట్టమల్లు, ఇనుముల మల్లేశం, రావుల రాజేశ్, కాసుల ప్రతాప్, తోటకూరి చేరాలు, అనుమాసు సత్యం, సులుగం అశోక్, బొల్లం కార్తీక్, రావుల రాజేశ్, ముప్పు మధు, ఇనుముల రవీందర్, నలిగంటి యాకూబ్, తోట రుక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

గిర్మాజీపేట/ఖిలావరంగల్: సీఎం కేసీఆర్ జనరంజక పాలనను చూసి వివిధ పార్టీల నుంచి భారీగా వలసలు కొనసాగుతున్నాయని, బీఆర్‌ఎస్‌ది వందశాతం అభివృద్ధి ఎజెండా అని, ఇందుకు తాజా పరిణామాలే నిదర్శనమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి-సత్యనారాయణ, యూత్ నాయకుడు బాషకర్ల హరికృష్ణ ఆధ్వర్యంలో శివనగర్‌లో వరంగల్ జిల్లా యువమోర్చా ఉపకోశాధికారి, తూర్పు నియోజకవర్గ యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ జమరపు హనుమాన్, బీజేపీ సీనియర్ నాయకుడు దాసి సురేందర్, కాంగ్రెస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు పరిమళ్ల భిక్షపతి, పాశికంటి మురళికి ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ ఇటీవల తన కాలుకు శస్త్రచికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఉన్నారు. అలాగే, ఖిలావరంగల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల సత్యనారాయణ, దొడ్డ భిక్షపతి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



క్రీడా మైదానాన్ని ప్రారంభిస్తున్న శివకుమార్

# మొగిలిచెర్లలో క్రీడా మైదానం ప్రారంభం

గీసుగొండ, అక్టోబర్ 28: వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో స్థానికులు బరుపటి నాగరాజు, వనపర్తి ప్రవీణ్ సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని శనివారం బీఆర్‌ఎస్ నాయకుడు సుంకరి శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా మైదానాన్ని క్రీడాకారులందరూ వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మధుకర్, ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ గజ్జి రాజు, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముక్కెర సతీశ్, సదానందం, రఘు, రాజు, ఉజ్వల్, శ్రవణ్‌కుమార్, పూర్ణచందర్, రామచంద్ర, కిశోర్, శ్రీనివాస్, పూర్ణచందర్, పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు నా క్లయింటు అయిన దేసు శ్రీనాథ్, తండ్రి: క్రిష్ణదాసు, నివాసం: ఇ.నెం. 11-5-1/5, లేబర్ కాలనీ, వరంగల్ గారు తెలియ జేయునది ఏమనగా దివి: 05-10-2023 రోజున సుమారు 11:00 గంటల ప్రాంతంలో నా క్లయింటు వరంగల్ పోచంమైదన్ దగ్గర ఉన్నటువంటి రిలయన్స్ ఫ్రెష్ సమీపంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వచ్చి తిరిగి బట్టల బజార్‌కు వచ్చు మార్గ మధ్యలో తనకు సంబంధించిన లక్ష్మిపురం గ్రామములోని సర్వే నెం. 92 లో గల ప్లాటు నెం. 429.200 చదరపు గజముల ప్లాటు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 2153/2012 మరియు ఇతర జిరాక్స్ దస్తావేజులతో కూడిన బ్యాగ్ పోయినది. నా క్లయింటు ఎన్ని ప్రయాత్నములు చేసినా దొరకలేదు. కావున ఎవరికైన పై తెలిపిన దస్తావేజు దొరికినచో ఈ దిగువ అడ్రసుకు తెచ్చి ఇవ్వగలరని కోరుచున్నారు. ఎవరు కూడా అట్టి దస్తావేజులను దుర్వినియోగపరచకుడదని నా క్లయింటు హెచ్చరించనైనది.

ఇట్లు: **డి.రాధిక,** అడ్వకేట్,
ఇ.నెం. 16-2-18, కరీమాబాద్, వరంగల్.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు నా క్లయింటు అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్, దామెర బ్రాంచ్ గారు తెలియ జేయునది ఏమనగా, హన్మకొండ నగరం, కొత్తూరు జెండ ప్రాంతంలోని ఇ.నెం. 4-4-71, నివాసితులైన K. సాంబలక్ష్మీ, భర్త: మునీందర్ గారికి చెందిన హన్మకొండ జిల్లా, వడ్డెపల్లి గ్రామములోని ఇ.నెం. 2-10-570 లోని 273.00 చదరపు గజముల ఇల్లు మరియు ఖాళీ స్థలముపై ఋణము కొరకు అభ్యర్థించినారు. తదనుగుణంగా నా క్లయింటు వారి యొక్క దస్తావేజులను పరిశీలించి పిదప సూచాయిగా లోను మంజూరు చేయుటకు అంగీకరించియుంటిమి. కావున కోపెల చంద్రకళ గారికి చెందినటువంటి ఆస్థి అనగా ఈ షెడ్యూల్ దాఖలా గల ఆస్థిపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు గాని, క్లైములు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో ఈ దిగువ అడ్రసుకు వారము దినములలో తగిన సాక్షాదారములతో తెలుపగలరు. లేనిచో నా క్లయింటు ఇందు షెడ్యూల్ దాఖల గల ఆస్థిపై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలుగాని, క్లైములు గాని, అభ్యంతరములు గాని లేవని భావించి షెడ్యూల్ దాఖలా ఆస్థిపై ఋణం మంజూరు చేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

**షెడ్యూలు:** హన్మకొండ జిల్లా, వడ్డెపల్లి గ్రామములోని సర్వే నెం. 2-10-570 లోని 273.00 చ.గ. ఇల్లు మరియు ఖాళీ స్థలము ఈ దిగువ హద్దులలో కలదు. తూర్పు: ప్లాటు నెం. 12, పడమర: 33 ఫీట్ల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం. 10, దక్షిణం: 33 ఫీట్ల రోడ్డు.

ఇట్లు: **పద్మ అరవింద్,** న్యాయవాది,
ఇ.నెం. 8-11-180, పి.ఎస్.బి. లెన్, జె.పి.యన్. రోడ్, వరంగల్.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA**

I.A. No. 665 of 2022
in O.S. No. 88 of 2020

Between:
Sama Saritha and another
...Petitioners/D.1 & 2
And
Theerthala Veeraiah
...Respondent/Plaintiff

To
Sri. Theerthala Veeraiah, S/o. Rajaram, Age: 58 years, Occu: Business, R/o. H.No. 2-2-496, Kishanpura, Hanamkonda town and District.
Respondent/Plaintiff in the suit

**NOTICE**

Please take notice that the above Petitioners/ Defendants No.1 & 2 filed the above application to condone the delay in setting aside the exparte decree dt: 18-10-2021 in the above suit. The said petition is coming up for your appearance and the same is stands posted to 03-11-2023 for your notice. And to appear in person or through a Pleader on 03-11-2023 at 10.30 AM. And in your absence the matter will be decided on merits setting you exparte.

"By the order of the Court"

Date: 20-10-2023,
Sd/- **D. RAMAKANTH,** Advocates,
H.No. 13-2-138, Matwada, Warangal.